మనసాయరా మాధవా నినుజూడ
మదిలోన దరిజేర ముదమార నినువేడ

౧. మల్లెలు మొల్లలు మాలతీ లతలు
వేయికనులతో వేచియుండగా
అల్లన మెల్లన పిల్లనగ్రోవితో
అల్లరి చేయుచు ఆడేటివేళ

౨. నందనవనమున నడిరేయి జామున
కల్లలెరుగవని గొల్లభామలే
మోహిని యమునా మోహన మురళి
మురిసి మురిసి నిను వెదకిన వేళ

౩. మధువును మించిన తీయని మమతల
చెదరిన మనసుతో కొసరిన రాధ
ఎటుల దాగుదువు ఆనతి నీకిక
విసుగు బింకమున పలికిన సత్య
స్వామి సేవకై సాధ్వి రుక్మిణి
నోములు నోచిన పండుగ వేళ